**మేడిగడ్డ బ్యారేజీ (కాళేశ్వరం ప్రాజెక్ట్) మునిగిపోవడం పై**

**భారత ప్రభుత్వ డ్యామ్ సేఫ్టీ అథారటీ కమిటీ నివేధిక ముఖ్యంశాలు.**

1) తెలంగాణలోని మేడిగడ్డ బ్యారేజీ కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైనది. ఇది 2019లో నిర్మించబడింది. ప్రాణహిత నది గోదావరిలో కలిసే చోట నుండి 22 కిలోమీటర్ల దిగువన గోదావరి నదిపై ఉంది. బ్యారేజీలో 85 సెక్షన్లు ఉన్నాయి. 2023 అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ పునాది కృంగిపోయింది.

2)ఈ ఘటన పై స్పందిస్తూ భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి (NDSA) మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు (Piers) మునిగిపోయిన ఘటన పై విచారణకు కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ అక్టోబర్ 24, 2023న మేడిగడ్డ డ్యామ్‌ని సందర్శించింది. అక్టోబర్ 25, 2023న వివిధ శాఖల రాష్ట్రా అధికారులతో కమిటీ సమావేశమైంది.
కమిటీ తమ దర్యాప్తు చేయ్యడం కోసం రాష్ట్ర అధికారుల నుండి 20 అంశాలకు సంబందించిన సమాచారాన్ని కోరింది.

3)కమిటీ కోరిన మొత్తం డేటాను రాష్ట్ర ప్రభుత్వం అందించలేదు. వారు జాబితాలోని అడిగిన 20 అంశాలలో కేవలం 11 అంశాలకు సంబందించిన డేటాను మాత్రమే సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన డేటా అసంపూర్తిగా ఉంది. అక్టోబర్ 29, 2023లోపు మిగిలిన డేటాను సమర్పించకపోతే బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన పరీక్షలు, అధ్యయనాలను రాష్ట్రం చేయించలేదని భావించాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ తెలియజేసింది.

4)ఇన్‌స్ట్రుమెంటేషన్, వర్షాకాలం ముందు మరియు తర్వాత ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్‌లు, కంప్లీషన్ రిపోర్ట్‌లు, క్వాలిటీ కంట్రోల్ రిపోర్ట్‌లు, థర్డ్-పార్టీ మానిటరింగ్ రిపోర్ట్‌లు, భౌగోళిక సమాచారం, వర్షాకాలం ముందు మరియు తర్వాత నది కొలతలను చూపించే ముఖ్యమైన స్ట్రక్చరల్ డ్రాయింగ్‌లకు సంబంధించిన డేటాను రాష్ట్రం కమిటీకి అందించలేదు. ఫలితంగా, ఈ సమాచారానికి అవసరమైన పరీక్షలు మరియు అధ్యయనాలను రాష్ట్రం నిర్వహించలేకపోయిందని కమిటి నిర్ధారించింది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం తమ

వద్ద ఉన్న సమాచారాన్ని ఇవ్వకున్నట్లయితే ఇది డ్యామ్ సేఫ్టీ యాక్ట్ 2021 ప్రకారం చట్టపరమైన చర్యలకు దారితీయవచ్చని కూడా రాష్ట్రానికి కమిటీ తెలియచేసింది.

5)మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు (Piers) కృంగిపోవడానికి ప్రధాన కారణం...ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ మరియు ఆపరేషన్ మెయింటెనెన్స్ మొదలైన నాలుగు విషయాలలో వైఫల్యం చెందడం జరిగింది.

6)పిల్లర్లు మునిగిపోవడానికి గల కారణాలు...

ఏ)బ్యారేజీ పునాది క్రింద ఉన్న ఇసుక కొట్టుకుపోవడం వలన పిల్లర్స్ సపోర్ట్ బలహీన పడింది.
బి)ఫౌండేషన్ మెటీరియల్ యొక్క పటిష్టత సామర్ధ్యం తక్కువగా ఉండటం.
సి)బ్యారేజీ లోడ్ వలన ఎగువన ఉన్న సెకాంట్ పైల్స్ (కాంక్రీట్) వైఫల్యం చెందడం.

7)బ్యారేజీ యొక్క ప్రణాళిక (ప్లానింగ్) మరియు రూపకల్పనలు (డిజైన్) సరిగా లేకపోవడం బ్యారేజీ వైఫల్యాన్ని స్పష్టంగా సూచిస్తోంది.

ఏ) బ్యారేజీని తేలియాడే నిర్మాణంగా రూపొందించారు. కానీ స్థిరమైన నిర్మాణంగా నిర్మించారు.
బీ) ప్రాజెక్ట్ అధికారులు బ్యారేజీకి ఎగువ మరియు దిగువ రెండు వైపులా కింద ఉన్న రాక్‌ని చేరుకోవడానికి వరుస సెకెంట్ పైల్ (కాంక్రీట్) గోడలను ఉపయోగించారు.

పైన పేర్కున్న విషయాలను పరిశీలిస్తే ప్లానింగ్ చేసిన విధంగా డిజైన్ జరగకపోవడం, డిజైన్ చేసిన విధంగా నిర్మాణం జరగకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది.

8) 2019లో బ్యారేజీని ప్రారంభించినప్పటి నుండి డ్యామ్ నిర్వాహకులు సిమెంట్ కాంక్రీట్ దిమ్మెలను, లాంచింగ్ అప్రాన్‌లను సరిగా పరిశీలించలేదు మరియు మెయింటెనెన్స్ చేపట్టలేదు. ఈ విషయంలో డ్యామ్ నిర్వాహకుల నిర్లక్ష్యం వలన బ్యారేజీ క్రమంగా బలహీనపడింది. ఇది దాని వైఫల్యానికి దారి తీసింది.

9) వర్షాకాలానికి ముందు మరియు తర్వాత ఏవైనా అసాధారణ సమస్యలు కనిపిస్తే తనిఖీలు నిర్వహించాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారటీ తెలంగాణ రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్‌ను (SDSO) పలుమార్లు సూచించింది. అయితే ఈ సూచనలను రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ ఆర్గ్నైజేషన్ సరిగా పాటించలేదని స్పష్టంగా తెలుస్తోంది. ఇది చాలా పెద్ద తప్పిదం. ఇది డ్యామ్ సేఫ్టీ యాక్ట్ 2021లోని నిబంధనలకు విరుద్ధంగా ఉంది. ప్రత్యేకంగా చాప్టర్ Xలోని 41 (బి) సెక్షన్ కింద తీసుకోవల్సిన చర్యలకు డ్యామ్ నిర్వాహకులు బాధ్యత వహించాలి.

10) అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ అథారటి, డ్యామ్ సేఫ్టీ యాక్ట్ (DSA-2021) లోని అనేక ఇతర నిబంధనలను పాటించలేదు. ఇది తీవ్రమైన సమస్య. ఎందుకంటే బ్యారేజీ వైఫల్యం ప్రజల జీవితాలకు మరియు ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగించే అవకాశం ఉంది.

11) మేడిగడ్డ బ్యారేజీలో ఒక బ్లాక్‌లో ఉత్పన్నమైన ఈ సమస్య కారణంగా మొత్తం బ్యారేజీ సక్రమంగా పనిచేయని పరిస్థితి ఏర్పాడింది. ఈ సమస్య పరిష్కారం జరిగే వరకు మొత్తం బ్యారేజీని ఉపయోగించడానికి ఎలాంటి అవకాశం లేదు.

12)బ్లాక్ నెం.7 ఉన్న సమస్య రిపేయిర్ చేయడానికి వీలుగా లేదు. మొత్తం బ్లాక్‌ని పునాదుల నుండి తొలగించి తిరిగి పునర్నిర్మించాలి. నిర్మాణ సారూప్యతలను పరిగణనలోకి తీసుకుంటే మేడిగడ్డ బ్యారేజ్‌లోని ఇతర బ్లాక్‌లు కూడా ఇదే రీతిలో వైఫల్యం చెందే పరిస్థితి ఉంది. ఒకవేళ ఇదే జరిగితే మొత్తం బ్యారేజీని పునర్నిర్మిచా న అవసరం వస్తుంది.

13)ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో రిజర్వాయర్‌ను నింపడం వల్ల బ్యారేజీ మరింత క్షీణించే అవకాశం ఉంది...అంటే ప్రస్తుత పరిస్థితిలో బ్యారేజీ పునర్నిరా ణం జరిగే వరకు ఏ విధంగాను ఉపయోగించలేము.

14)పరిస్థితి మరింత తీవ్రతరం కాకుండా ఉండటానికి, బ్యారేజీని పునరుద్ధరించే వరకు
ఈ క్రింది చర్యలు తీసుకోవాలి:

> ఏ) రిజర్వాయర్‌లో నీటిని నింపకూడదు, ఒకవేళ నింపితే ఇది పైపింగ్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అంటే...డ్యామ్‌ను సరి చేసే వరకు ప్రజలకు నీటి సరఫరా చేయ్యలేని

పరిస్థితి ఉంటుంది.

బీ)గాంట్రీ క్రేన్ ఆపరేట్ చేయకూడదు.

15) కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా మేడిగడ్డ ఎగువన నిర్మించిన అన్నారం మరియు సుందిళ్ల బ్యారేజీలు కూడా ఇదే విధమైన డిజైన్‌లు మరియు నిర్మాణ పద్ధతులు కలిగి ఉన్నాయి. అంటే ఇవి కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కునే పరిస్థితులు ఉన్నాయ్. అన్నారం బ్యారేజీ దిగువన బాయిలింగ్ సమస్య సంకేతాలు ఇప్పటికే ఉన్నాయి. గత రెండు రోజులుగా ఇది గమనిచండం జరిగింది. ఇలాంటి సంకేతాలు మరియు పైపింగ్ సమస్యలను గుర్తించడానికి ఈ రెండు బ్యారేజీలను వెంటనే మేడిగడ్డ బ్యారేజీతో పాటే యుద్ధ ప్రాతిపదికన తణిఖీలు నిర్వహించడం చాలా అవసరం.